


2లో

# వైకాపా లోకి భారీ చేరికలు

## - కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే కేపీ


RK అగ్ని న్యూస్


The Power Of Truth

9441533080 - 8309890844

మార్చి : 01 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 47


# షాదిఖాన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని కంభం బస్టాండ్ సెంటర్లో రూ 2 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న షాధిఖానా పనులను మార్కాపురం నియోజక వర్గ వైసిపి ఇంచార్జీ, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రతినిధులు, షాదీఖానా ప్రతినిధులు ఎమ్మెల్యే అన్నా కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సెక్రటరి, ఏఎంసి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు,



2లో

# హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 సం. జైలు శిక్ష

## - రూ.500 జరిమాన విధించిన మార్కాపురం అసిస్టెంట్ సెషన్స్ కోర్టు



అగ్ని న్యూస్, మార్కాపురం: హత్యాయత్నం కేసులో నిందితునికి మార్కాపురం కోర్టు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ 500 జరిమానా విధించింది. వివరాల ప్రకారం కొమరోలు మండలంలోని పి.పొట్టిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన ప్రొద్దుటూరి శివ (25 సం.) అతని తల్లి కాశమ్మ (46సం.) లపై అదే గ్రామానికి చెందిన వారి బంధువైన గుంతపల్లి చిన్న బాదరయ్య (49 సం.) కుటుంబ తగాదాలను మనసులో పెట్టుకొని ఇనుప రాడ్డుతో గాయపరిచాడు. అలాగే మార్చి 17, 2018న ఇరివురు ని చంపాలనే ఉద్దేశ్యంతో వారిని కత్తితో పొడిచి హత్యాయత్నం చేసిన ఘటనలో కొమరోలు పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై షేక్.అబ్దుల్ రెహమాన్ కేసు నమోదు చేశారు. సమగ్ర దర్యాప్తు చేపట్టి, ముద్దాయిను అరెస్ట్ చేసి, రిమాండుకు పంపించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొండపాటి గాంధీ రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. ఈ కేసులో జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్ధవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితునిపై నేర నిరూపణ అయినందున గురువారం

2లో

# ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీదేవి



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం లోని తిప్పాయపాలెం ఎంపీటీసీ బండి లక్ష్మీదేవి మార్కాపురం ఎంపీపీ గా గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీపీ గా ఉన్న పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి రాజీనామా చేయడంతో బండి లక్ష్మీదేవి ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రాదేశికాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో తోట చందన, నూతన ఎంపీపీ లక్ష్మీదేవి చేత బాధ్యతల స్వీకరణ కార్యక్రమం

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
01 శుక్రవారం, మార్చి 2024

## విద్యార్థినులకు మగ్గం వర్క్‌పై ఉచిత శిక్షణ




అగ్ని న్యూస్,మార్కాపురం:మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ను అందజేయడం జరుగుతుందని సంస్థ సెక్రెటరీ గుంటక వనజాక్షి తెలిపారు.రెడ్డి మహిళా కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ సంబంధించి గత 30 రోజులుగా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆ సంస్థ సెక్రెటరీ గుంటకవనజాక్షి చెన్నారెడ్డి మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు అందులో భాగంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు కూడా మగ్గం వర్క్ పై శిక్షణ ఇస్తే బాగుంటుందని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని స్వీకరించామని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 30 రోజులపాటు కొనసాగిందని ఇందులో 25 మంది పాల్గొన్నారని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ శిక్షణ పూర్తి చేసకుని ప్రశంస పత్రం అందుకున్న అనంతరం విద్యార్థినీలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లో మగ్గం వర్క్ కు మంచి డిమాండ్ ఉందని, ఇలాంటి సందర్భంలో ఈ వర్క్ కు సంబంధించి ఉచితంగా మాకు శిక్షణను అందించినమానవతా సంస్థ సేవా సెక్రెటరీ వనజాక్షి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే బ్యూటీషియన్, స్టిచింగ్ కు సంబంధించి కూడా శిక్షణ ఇవ్వాలని కోరగా అందుకు స్పందించిన వనజాక్షి తప్పకుండా పరిశీలించి శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

# వైకాపా లోకి భారీ చేరికలు

అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని నల్లబండ బజార్ లో గురు వారం గిద్దలూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి సమక్షంలో దాదాపు 500 మంది వైఎస్సార్ కాంగ్రెస్పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి నియోజకవర్గ సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి, పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలని కెపి నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్, గిద్దలూరు వార్డ్ మెంబర్లు,చేరెడ్డిజయరాం రెడ్డి, డి ఆర్ యు సి సి మెంబర్, సీనియర్ వైసీపీ నాయకులు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, గిద్దలూరు టౌన్ వైసీపీ నాయకులు చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభాగం సహాయ కార్యదర్శి దొంత లక్ష్మీదేవి, 17వ వార్డు కౌన్సిలర్,ముడియం చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు యర్రం వెంకట రామిరెడ్డి, వైయస్ఆర్సీపీ గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్,దిలీప్ రెడ్డి వైఎస్ఆర్ సేవాదళ్ మెంబర్ చేరెడ్డి యూత్ లీడర్, వైఎస్ఆర్సిపి నాయకులు,షేక్. హరూన్ రషీద్,పొలపల్లి శివకుమార్ వైసీపీ నాయకులు,నేలటూరి శ్రీమిత్ర రెడ్డి చేరెడ్డి యూత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీదేవి

నిర్వహించారు. నూతన ఎంపీపీ కి అభినందనల వెల్లువనూతన ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీదేవి ని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారు బాపనరెడ్డి,ఏఎంసీ చైర్మన్ షంషీర్ అలీ బేగ్,మాజీ ఏఎంసీ చైర్మన్ గొలమారు శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సోదరుడు కుందూరు వెంకటరెడ్డి,డి ఎల్ డి వో సాయికుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాదిఖాన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అన్నా

మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు డాక్టర్ సయ్యద్ మక్బూల్ భాష, వైసిపి నాయకులు పి ఎల్ పి యాదవ్,కౌన్సిలర్ ఎం సిరాజ్ భేగ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల గురించి కాంట్రాక్టర్ భీమవరం వెంకటేశ్వర రెడ్డి, అన్నా రాంబాబు కు మ్యాప్ ద్వారా వివరించారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 సం. జైలు శిక్ష

మార్కాపురం అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి .బి.దేవేంద్ర రెడ్డి నిందితునికి 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.500 జరిమాన విధించారు.పై కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్ధవంతంగా ట్రయిల్ మానిటరింగ్ చేసి నిందితునికి శిక్ష పడటంలో క్రియాశీలకంగా పనిచేసిన ప్రస్తుత మార్కాపురం టౌన్ ఎస్సై షేక్. అబ్దుల్ రెహమాన్, ఏ పి పి దొండపాటి గాంధీ రెడ్డి, కోర్టు లైజన్ ఆఫీసర్ ఐ.వి.శ్రీనివాసరావు,మార్కాపురం టౌన్ ఏ ఎస్సైషేక్ మునాఫ్, కొమరోలు కోర్టు పి సి బి.అంజినాయక్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



# మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ



అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాలకు చెందిన 8 వ తరగతి విద్యార్థులు దాతృత్వం చాటుకున్నారు. గిద్దలూరు పట్టణంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో మానసిక వికలాంగులకు, స్ప్రింగ్‌బోర్డ్ పాఠశాల విద్యార్థులు గురువారం పండ్లను పంపిణీ చేశారు. అనంతరం మానసిక వికలాంగులతో విద్యార్థులు కాసేపు గడిపారు.ఇలా మానసిక వికలాంగులతో గడపటం చాలాఆనందంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా వైసిపీ నాయకులు



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండలంలోని తాడివారిపల్లె కు చెందిన మరియమ్మ ఆనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని ఎంపీపీ భూ లక్ష్మీ రామ సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి,సొసైటీ చైర్మన్ రామిరెడ్డి,వైస్ ఎంపీపీ సుజాతలు పరామర్శించి నివాళి అర్పించారు.ఎమ్మెల్యే అన్నా రాంబాబు అందించిన 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాన్ రత్నం, వైస్ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, నాయకులు శివ నారాయణరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న తాటిపర్తి



## - ప్రజల దాహార్తిని తీర్చడంలో ముందడుగు




అగ్ని న్యూస్, పెద్దారవీడు: సాధారణంగా పశ్చిమ ప్రాంతం ఎర్రగొండపాలెం నియోజకవర్గం అంటే వెనకబడిన ప్రాంతంగా చెప్పవచ్చు. అలాంటి ఈ ప్రాంతంలో ప్రధాన సమస్య నీటి సమస్య.ఈ సమస్య పరిష్కారం కోసం గత పాలకులు ఎన్నో ప్రయోగాలు చేశారు కానీ సాధ్యపడలేదు.అయితే వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా తాటిపర్తి చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నీటి సమస్యపై ప్రధానంగా ఫోకస్ పెట్టారు.ఎలాగైనా ఈ ప్రాంత వాసుల నీటి కష్టాలు తీర్చాలని సంకల్పంతో తన సొంత నిధులతో ట్యాంకర్ ల ద్వారా ప్రస్తుతానికి నీటిని సరఫరా చేసుకోండి నేను మీ గ్రామానికి వచ్చేనాటికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని నియోజకవర్గ ప్రజలకు ఖచ్చితమైన హామీ ఇచ్చారు.అయితే ఆయన మాటలను కొందరు నాయకులు నీళ్లే లేని ప్రాంతంలో బోర్ ఎలా వేస్తారు.. నీరు ఎలా వస్తాయి మా నీటి సమస్యను ఎలా పరిష్కరిస్తారు అని అన్నారు. మాటలు చెప్పటానికి బాగానే ఉన్నా చేతల్లో ఇది అసాధ్యం అన్న విమర్శకుల నోర్లు మూయించే విధంగా అసాధ్యాన్ని సుసాధ్యం చేసి నిరూపిస్తున్న తాటిపత్రి మా ప్రాంతానికి వచ్చిన మరో భగీరథుడుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. బుధవారం తంగిరాలపల్లి లో, గురువారం ఎస్. కొత్తపల్లి.. గ్రామం ఏదైనా సరే నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కరించాలని సంకల్పంతో చంద్రశేఖర్ ముందుకు వెళ్తున్నారు.విషయానికొస్తే పెద్దారవీడు మండలంలోని ఎస్. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ వెన్న సంజీవరాణి,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి వెన్న శివకృష్ణారెడ్డి,స్థానిక వైసీపీ నాయకులు తమ గ్రామంలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి ఎద్దడి నివారణకు గతంలో సర్పంచి సొంత నిధులతో బోరు వేయడం జరిగినది. బోర్ కు కావలసిన ప్యానెల్ బోర్డు, మోటార్,పైపులు ,కేబుల్ వైర్ ఏర్పాటు చేయవలసిందిగా ఎర్రగొండపాలెం వైసీపీ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ని సర్పంచ్ వెన్న సంజీవరాణి, మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి వెన్న శివకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు,గ్రామస్తులు కోరగా వెంటనే స్పందించిన ఆయన సంబంధించిన వాటిని ఏర్పాటు చేయాలని ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి తెలియజేశారు..

**బోరు ను ప్రారంభించిన ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి**

ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తూ ప్రజలకు సేవ చేయడానికే మీలో ఒకడిగా ఉండే వ్యక్తి గా నేను ఉన్నాను అని నియోజకవర్గ ప్రజలకు బోరోసా ఇచ్చిన మంచి వ్యక్తి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా చంద్రశేఖర్ ను గెలిపించుకోవాలని కోరారు.ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో సర్పంచి వెన్న సంజీవ కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య, ఎస్.వెంకటరెడ్డి ,టి.వెంకటరెడ్డి ,వై.వెంకట రెడ్డి, టి.మల్లయ్య,డి.వెంకట రెడ్డి,వెన్నా రవి శేఖర్ రెడ్డిఎస్. శివప్రసాద్ రెడ్డి,ఇంజనీర్ అసిస్టెంట్ మురళీమోహన్ రెడ్డి అగ్రికల్చర్ అసిస్టెంట్ చిన్న,వాలంటీర్లు,ప్రజలు సారథులు,బూత్ కన్వీనర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సర్వభూపాలుని అవతారంలో భక్తులకు



## దర్శనమిచ్చిన మువ్వగోపాలుడు

అగ్ని న్యూస్,తర్లుపాడు: తర్లుపాడు లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ వేణుగోపాలుడు శేష వాహనం పై మువ్వ గోపాలుడు అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభయ దాతలు పార్లపల్లి వెంకటేశ్వర ప్రసాద్ వీరి ధర్మపత్ని ఈశ్వరమ్మ, నీలకంటేశ్వర రావు వీరి ధర్మపత్ని హేమలత, సుధాకర్ రావు వీరి ధర్మపత్ని పద్మావతి, మురళి వీరిధర్మపత్ని అరుణలచే, అర్చకులు కారంపూడి రమణచార్యులు, కారంపూడి సాయి మోహన్‌చే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.స్వామి వారికీ విశేష అలంకరణ కూనపులి రమణ శర్మ అలంకరించారు. అనంతరం తర్లుపాడు మాడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు స్వామివారికి కాయాకర్పూరాలతో బ్రాహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆనువంశిక ధర్మ కర్త జవ్వాజి విజయ భాస్కర రావు,కొలగట్ల భాస్కర్ రెడ్డి, కుందురు కాసిరెడ్డి వివిధ రకాల వాహన ఉభయ దాతలు పాల్గొన్నారు.

## 2 న వైసీపీ సోషల్ మీడియా



## మిత్రులతో పరిచయ కార్యక్రమం

అగ్ని న్యూస్, గిద్దలూరు: ఫిబ్రవరి 2న 10 గంటలకు గిద్దలూరు కొత్తపట్నం రెస్టారెంట్ వద్ద గల బాదం రఘు కంటైనర్ స్థలం లో వైయస్సార్ సీపీ సోషల్ .మీడియా మిత్రులతో పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైకాపా నాయకులు తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్చ్ కుందూరు నాగార్జున రెడ్డి వారి తమ్ముడు కుందూరు కృష్ణ మోహన్ రెడ్డి లతో ఏర్పాటు చేసిన ఈ పరిచయ కార్యక్రమానికి వైయస్సార్ సీపీ సోషల్ మీడియా మిత్రులు అందరూ తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.




## ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్‌లో సృజనాత్మకత యొక్క శక్తివంతమైన ప్రదర్శన ఆవిష్కృతమైంది. సంస్థ యొక్క ఇన్నోవేషన్ సెల్ ఫిబ్రవరి 28, 29 తేదీలలో ఒక గ్రాండ్ ఎగ్జిబిషన్ పోటీని నిర్వహించి, దాని విద్యార్థుల చాతుర్యాన్ని ప్రదర్శించిందని చైర్మన్ వెన్నా హనుమారెడ్డి తెలిపారు. 60 కి పైగా ప్రాజెక్టులను విద్యార్థులు సగర్వంగా ప్రదర్శించారు. విజ్ఞానం, ఆవిష్కరణల సాధన పట్ల విద్యార్థి సంఘం యొక్క ఉత్సాహం అంకితభావానికి ఈ సంఘటన నిదర్శనమని, విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా పోస్టర్‌లను ప్రదర్శించడానికి దేశంలోని గొప్ప ఆవిష్కరణలపై వివరించే పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లను అందించడానికి కూడా వేదికపైకి వచ్చారని ఆయన కొనియాడారు. వారి ప్రదర్శనలు సమాజంపై సైన్స్ , టెక్నాలజీ యొక్క పరివర్తన ప్రభావాన్ని హైలైట్ చేస్తూ తెలివైనవని నిరూపించాయన్నారు. పాల్గొన్న విద్యార్థులకు చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ అభినందనలు తెలిపారు. సంస్థలో ఆవిష్కరణలను పెంపొందించడంలో వారి అసాధారణ ప్రయత్నాలు, అంకిత భావానికి వారు విద్యార్థులను అభినందించి అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా,ఆవిష్కరణలో శ్రేష్ఠతను సూచించే ఉత్తమ ప్రాజెక్టుకు షీల్డ్‌ను అందించారు.సభను ఉద్దేశించి వెన్నా హనుమ రెడ్డి, డాక్టర్ ఉషా ఈశ్వరన్, విద్యార్థులు తమ విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆవిష్కరణల కొత్త మార్గాలను అన్వేషించడాన్ని కొనసాగించాలని ప్రోత్సహించారు. భవిష్యత్తును రూపొందించడంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని వారు నొక్కిచెప్పారు. అంతేగాక ఈ పరివర్తన ప్రయాణంలో విద్యార్థులు ముందుండాలని కోరారు.హాజరైన వారందరికీ చిరస్థాయిగా నిలిచిపోయేలా కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది.

## బోడపాడులో భవిష్యత్తుకు గ్యారెంటీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి, మండలంలోని బోడపాడు గ్రామంలో బొగ్గు శేఖర్ రెడ్డిఆధ్వర్యంలో గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగు దేశం నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు.రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు.బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సందర్భంగా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలైన ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలతో పాటు తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడమే గాక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం,ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని తెలిపారు.పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, గుంటక శ్రీనివాస రెడ్డి, మస్తాన్, బోడపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న బీజేపీ ప్రజా పోరు యాత్ర



అగ్ని న్యూస్,మార్కాపురం: భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పోరు యాత్ర కార్యక్రమం జోరుగా సాగుతోంది. గురువారం మార్కాపురం మండలంలో యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడుతుంది వివరించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఫల్యాలపై, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై ప్రజలకు తెలియజేశారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అనేక శాఖలకు కేటాయించిందని, అవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లతో సొమ్మొకరిది షోకు ఒకరిది అన్నట్లుగా ప్రచారం చేస్తుందని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి మరొకసారి ప్రధాని నరేంద్ర మోడీ గారిని మరలా ప్రధానిగా చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమం పెద్ద నాగులవరం, నికరంపల్లి, కోల భీమునిపాడు,జమ్మనపల్లి, కొట్టాలపల్లి, వేములకోట గ్రామాల మీదుగా సాగినది. ఈ కార్యక్రమంలో పోరు యాత్ర కన్వీనర్ రాజా శ్రీకాంత్, మార్కాపురం మండల అధ్యక్షులు సైతం శివప్రసాద్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారావు, నాగేశ్వరరావు, గొల్ల కాశీ రావు వై వెంకట్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాగుంట ను కలిసిన ఎయంసీ మాజీ చైర్మన్ డీవీ



అగ్ని న్యూస్,మార్కాపురం: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి రాజీనామా చేసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని మార్కాపురం మాజీ ఎయంసీ చైర్మన్ డీవీ కృష్ణారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాగుంట తనయుడు రాఘవ రెడ్డి టీడీపీ నుంచి ఒంగోలు ఎంపీ గా పోటీ చేయనున్న నేపథ్యంలో డీవీ కృష్ణారెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కృష్ణారెడ్డి గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా ఉన్నారు. మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి కి స్వయానా షడ్డకుడు. అయితే గత ఎన్నికల్లో కొన్ని కారణాల వల్ల వైకాపా అభ్యర్ధి కెపి నాగార్జున రెడ్డి కి మద్దతు ఇచ్చారు. అప్పటి నుంచి డీవీ వైకాపా లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. కాగా తాజాగా ఆయన వైకాపాను వీడిన మాగుంట తో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

## బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్,మార్కాపురం: శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయం లో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల గోడ పత్రికను గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు ఆవిష్కరించారు. గురువారం మార్కాపురం లోని ఆయన స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం దర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, మార్కండేశ్వర దేవస్థానం చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, దర్మకర్తలు, అర్చకులు తేజ శర్మ, ఆంజనేయ శర్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి అని ఆలయ కమిటీ చైర్మన్ వాలిచర్ల కేశవరావు తెలిపారు.

## ఎన్ఎస్ వ్యవసాయ కళాశాలకు ఐకార్ గుర్తింపు



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం సమీపంలోని గొబ్బూరు గ్రామ పరిధిలో ఉన్న ఎన్ఎస్ వ్యవసాయ కళాశాలకు జాతీయస్థాయిలో భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఐకార్ గుర్తింపు వచ్చింది. మనదేశంలో ఉన్న వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు,కళాశాలలకు ఈగుర్తింపు ఎంతో అవసరం. 2016వ సంవత్సరంలో నాదెళ్ళ సుబ్రహ్మణ్యం చే స్థాపింపబడిన ఈకళాశాల ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విద్యాలయానికి అనుబంధంగా ఉంటూ ఎన్ఎస్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో పనిచేస్తుంది. కాగా కళాశాలకు లభించిన ఈ గుర్తింపు (అక్రెడిటేషన్)ఫిబ్రవరి 2029 (ఐదు సంవత్సరాలు) వరకు కొనసాగుతుందని కళాశాల ఛైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి తెలిపారు. ఈ గుర్తింపు వలన కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇతర వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో పై చదువుల కొరకు అడ్మిషన్లు, ఇతర సంస్థలలో ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు మెండుగా ఉన్నాయి అని అన్నారు. గత ఆగస్టులో ఐకార్ వారు నియమించిన బృందం, కళాశాలను సందర్శించి, నిర్దేశించిన ప్రామాణికాల ప్రకారం విద్య, ప్రయోగశాలలు, హాస్టల్ వసతి, ఫారం మరియు బోధన కొరకు కావలసిన ఇతర వసతులను కుణ్ణంగా పరిశీలించడంజరిగింది. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల చైర్మన్ నాదెళ్ళచంద్రమౌళి, కళాశాల సలహాదారులు, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయవిద్యాలయ మాజీ ఉపకులపతి డాక్టర్ పి. రాఘవ రెడ్డి,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్.వి.ఎస్.కె. రెడ్డిమాట్లాడుతూ కళాశాల అధ్యాపక బృందం ను, బోధనేతర సిబ్బందిని, విద్యార్థినీ విద్యార్థులను అభినందించి,కలిసికట్టుగా పని చేసి మరింత ఎత్తుకు ఎదగాలని ప్రోత్సహించారు.


అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కొలువు తీరిన చెన్నకేశవ స్వామి ఆలయ నూతన కమిటీ



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి ఆలయం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. స్వామి వారి చెంత,ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.నూతన పాలకమండలి కొందరు కొత్త వారు, మరికొందరు పాత వారితో ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీ చైర్మన్ గా పెనుగొండ కేశవరావు, ధర్మకర్తలు గా గోపాలుని హరిహరరావు,సూరే సురేంద్ర,గుంటక విజయలక్ష్మి,సాదం వీరయ్య, పిన్నిక లక్ష్మి, సురభి లక్ష్మీదేవి, కందుకూరి సుబ్బమ్మ,కురాటి మహాలక్ష్మి , ఎక్స్ అఫిషియో మెంబర్ గా ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు ప్రమాణస్వీకారం చేశారు.నూతన పాలక మండలి ని పలువురు అభినందించారు.

## నూతన ఎంపీపీ ని అభినందించిన ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మండల నూతన ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టిన బండి లక్ష్మీదేవి,కృష్ణారెడ్డి లను గిద్దలూరు ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు అభినందించారు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారు బాపనరెడ్డి, మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ గొలమారు శ్రీనివాసరెడ్డి, నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి ని సత్కరించిన రాచర్ల మాజీ సర్పంచ్ శకుంతల



అగ్ని న్యూస్, గిద్దలూరు: మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి ని,రాచర్ల మాజీ సర్పంచ్ బంధం శకుంతల గురువారం ఘనంగా సత్కరించారు.వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ మురళీ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కనిగిరి ప్రజానీకానికి రుణపడి ఉంటా


**- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్**





అగ్ని న్యూస్,కనిగిరి: కనిగిరి నియోజకవర్గం ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం కనిగిరి వైఎస్ఆర్ భవన్ లో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన వేలాది మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, 2014లో జరిగిన ఎన్నికలలో కందుకూరు లో వద్దు కనిగిరి లోనే పోటీ చేయి అని ఆదేశించారు అని అన్నారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా నేను కనిగిరిలో పోటీ చేసి చాలా తక్కువ ఓట్లతో ఓడిపోయానని తెలిపారు. తదుపరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ నన్ను భుజాల మీద ఎక్కించుకొని 2019 వరకు నియోజకవర్గంలో ఇల్లు ఇల్లు తిరిగి 42,000 మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అందరూ కార్యకర్తలకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఇప్పుడు నన్ను కందుకూరు నియోజకవర్గం లో శాసన సభ్యుడుగా నిలబడమని జగనన్న ఆదేశించి కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించారని అన్నారు. నాకు కందుకూరు లో బాగా పరిచయాలు ఉన్నప్పటికీ, కనిగిరి ని వదిలి పోవాలంటే ఇబ్బంది గా ఉందన్నారు. 40 రోజుల నుంచి  నన్ను జగనన్న కందుకూరులో నిలబడమని కోరుతూ ఉండగా నేను కనిగిరి కావాలని పట్టుబట్టానని, కానీ జగనన్న నన్ను కందుకూరులోనే నిలబడాలని కోరగా ఆయన ఆదేశాలకు అనుగుణంగా కందుకూరులో పోటీ చేస్తున్నానని చెప్పారు. కందుకూరు ప్రజలందరూ జగనన్న ముఖంచూసి ఆయన చేస్తున్న అభివృద్ధి కోసం అయినా ఓట్లు వేసి నన్ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నేను కందుకూరు ఎమ్మెల్యేగా గెలిచినా,కనిగిరి వారికి కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి అవసరాలను తీర్చడానికి ప్రయత్నిస్తానని అన్నారు. సానికొమ్ము రంగనాయకుల రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎయంసీ చైర్మన్ చింతకుంట్ల సాల్మన్ రాజు, చైర్మన్ అబ్దుల్ గఫార్,ఎంపీపీ ప్రకాశం, మూడమంచు వెంకటేశ్వర్లు, పెన్నా వెంకటేశ్వర్లు, హుస్సేన్ రెడ్డి, సంగు సుబ్బారెడ్డి, డాక్టర్ మురళి,వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరావు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, రహీం,ఎక్స్ ఎంపిటిసి జిలానీ, రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మినేని సుజాత, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జెసిఎస్ కన్వీనర్లు  యక్కంటి శ్రీనివాసులురెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, షేక్ ఖాదర్బాషా, శీలం సుదర్శన్, అట్లా రామచంద్ర రెడ్డి, మాలకొండ రెడ్డి, కంటూ గురవయ్య,ఎస్సీ నాయకులు కిషోర్, డాక్టర్ రసూల్, రామనబోయిన శ్రీనివాసులు,శ్రీహరి రెడ్డి, భారతి, నాగమణి,నాగూర్ బి, నాగేంద్ర, అంకిరెడ్డి, విజయ్ రెడ్డి, సిగా కృష్ణారావు, సయ్యద్ రసూల్, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)